
# బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకాన్ని ప్రవేశపెట్టిన బ్యాంక్?



డాక్టర్ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్,
ఐబీఎస్, హైదరాబాద్

## ద్రవ్య నిర్వహణ

2018-19లో నికర రికవరీ కాని రుణాల నిష్పత్తిలో తగ్గుదల, పరపతి వృద్ధిలో వేగవంతం కారణంగా బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రగతి మెరుగైంది. మూలధన మార్కెట్ నుంచి ఈక్విటీ ఫైనాన్స్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ రంగంలోని ఒత్తిడుల కారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యవనరుల ప్రవాహం తగ్గింది. 2017-18తో పోల్చినప్పుడు 2018-19లో రిజర్వు ద్రవ్యంలో వృద్ధి 14.5 శాతంగా నమోదైంది. చలామణీలో ఉన్న ద్రవ్యంలో పెరుగుదల కారణంగా రిజర్వు ద్రవ్యంలో అధిక వృద్ధి నమోదైంది. వివిధ ఆధారాల వైపు నుంచి పరిశీలించినప్పుడు 2018-19 లో రిజర్వు ద్రవ్యంలో పెరుగుదలకు ప్రభుత్వానికి నికర రిజర్వు బ్యాంక్ పరపతి కూడా కారణమైంది. గత సంవత్సరంతో పోల్చినపుడు నికర విదేశీ ఆస్తుల్లో తగ్గుదల సంభవించినప్పటికీ ఈ మొత్తం కూడా రిజర్వు ద్రవ్యం పెరుగుదలకు కారణమైంది.

- విశాల ద్రవ్యం ($M_3$)లో 2009 సంవత్సరం తర్వాత తగ్గుదల ఏర్పడింది. సమష్టి డిపాజిట్లలో పెరుగుదల కారణంగా 2018-19లో విశాల ద్రవ్యంలో పెరుగుదలను గమనించవచ్చు. విశాల ద్రవ్యంలో భాగమైన వివిధ అంశాలను పరిశీలించినప్పుడు కరెన్సీ, డిపాజిట్లలో పెరుగుదల కారణంగా విశాల ద్రవ్యంలో పెరుగుదల ఏర్పడింది. డిమాండ్, టైమ్ డిపాజిట్లలో (ఫిక్స్‌డ్ డిపాజిట్లు) పెరుగుదల వేగవంతమైంది. సమష్టి డిపాజిట్లలో వృద్ధి 2017-18లో 5.8 శాతం కాగా 2018-19లో 9.6 శాతానికి పెరిగింది. వివిధ ఆధారాలను పరిశీలించినప్పుడు షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల నుంచి వాణిజ్య రంగానికి పరపతి పెరిగినందువల్ల విశాల ద్రవ్యంలో పెరుగుదల ఏర్పడటాన్ని గమనించవచ్చు. ప్రభుత్వానికి బ్యాంక్ పరపతి ముఖ్యంగా రిజర్వు బ్యాంకు పరపతి కూడా విశాల ద్రవ్యం($M_3$)లో పెరుగుదలకు కారణమైంది.
- 2018 ఆగస్టు వరకు ద్రవ్యత్వ స్థితిగతులు ఆశాజనకంగా ఉన్నప్పటికీ సెప్టెంబర్ తర్వాత ద్రవ్యత్వం క్షీణించింది. 2018-19 సంవత్సరం చివరి రెండు త్రైమాసికాల లోనూ, 2019-20 మొదటి త్రైమాసికంలోను ద్రవ్యత్వ స్థితి సగటున లోటును ఎదుర్కొంది. 2018 సెప్టెంబర్ 15 - 26 మధ్య కాలంలో భారత బ్యాంకింగ్ వ్యవస్థ అధిక ద్రవ్యత్వ కొరతను ఎదుర్కొంది. ఈ కాలంలో ద్రవ్యత్వ లోటు రూ.1.18 లక్షల కోట్లుగా నమోదైంది. బహిరంగ మార్కెట్ చర్యల్లో భాగంగా రిజర్వు బ్యాంక్ రూ.30,000 కోట్లను ప్రకటించింది. ఈ చర్య ద్రవ్యత్వ కొరతను తాత్కాలికంగా కొంత మేర సులభతరం చేసినప్పటికీ ద్రవ్యత్వ కొరత దీర్ఘకాలంగా కొనసాగే సూచన గానే మిగిలిపోయింది.






- స్వదేశీ కార్యకలాపాల్లో నిమగ్నమైన ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల పనితీరు 2018-19లో మెరుగైంది.
  a. 2018 మార్చి నుంచి డిసెంబర్ 2018 మధ్య కాలంలో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల రికవరీ కాని రుణాలు 11.5 శాతం నుంచి 10.1 శాతానికి తగ్గాయి.
  b. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల Restructured Standard Advances నిష్పత్తి 0.7 శాతం నుంచి 0.4 శాతానికి తగ్గింది.
  c. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల Stressed Advances నిష్పత్తి ఇదే కాలంలో 12.1 శాతం నుంచి 10.5 శాతానికి తగ్గింది.
  d. ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల స్థూల రికవరీ కానీ రుణాల నిష్పత్తి 15.5 శాతం నుంచి 13.9 శాతానికి తగ్గింది.
  e. ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల స్టాండర్డ్ అడ్వాన్స్ నిష్పత్తి ఇదే కాలంలో 16.3 శాతం నుంచి 14.4 శాతానికి తగ్గింది.
  f. ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల Capital to risk-weighted asset ratio (CRAR) మెరుగుపడిన కారణంగా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల CRAR 13.8 శాతం నుంచి 14 శాతానికి పెరిగింది.
  g. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల return on assets (ROA) 2017-18లో 0.21 శాతం కాగా 2018-19లో 0.03 శాతానికి తగ్గింది. ఇదే కాలంలో ఈక్విటీపై రాబడి 2.41 శాతం నుంచి 0.4 శాతానికి తగ్గింది.
- గత కొన్ని సంవత్సరాలుగా ఆహారేతర బ్యాంక్ పరపతిలో వృద్ధి తగ్గినప్పటికి 2018-19లో మెరుగుపడింది. 2017-18లో ఆహారేతర బ్యాంక్ పరపతి వృద్ధి 7.7 శాతం కాగా 2018-19లో 11.2 శాతానికి పెరిగింది. ఇటీవలి కాలంలో పెద్ద పరిశ్రమల బ్యాంక్ పరపతిలో వృద్ధి నమోదైంది.

## మాదిరి ప్రశ్నలు

1. ఇటీవల ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్యను 27 నుంచి ఎంతకు తగ్గించాలని ప్రభుత్వ నిర్ణయించింది?
   1) 10 2) 12
   3) 13 4) 15
2. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఆంధ్రా బ్యాంక్ కింది ఏ బ్యాంక్‌లో విలీనమవుతుంది?
   1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   3) పంజాబ్ నేషనల్ బ్యాంక్
   4) విజయ బ్యాంక్
3. 2017-18తో పోల్చినపుడు 2018-19లో రిజర్వు ద్రవ్యంలో వృద్ధి ఎంతగా నమోదైంది?
   1) 10.5 శాతం 2) 11.5 శాతం
   3) 12.5 శాతం 4) 14.5 శాతం
4. 2018-19లో రిజర్వు ద్రవ్యంలో పెరుగుదలకు కారణం?
   1) ప్రభుత్వానికి నికర ఆర్.బి.ఐ. పరపతిలో పెరుగుదల
   2) టైమ్ డిపాజిట్ల పెరుగుదల
   3) లోటు విత్తం
   4) ఆర్.బి.ఐ.లో బ్యాంక్ డిపాజిట్ల పెరుగుదల
5. 2018-19లో కింది వాటిలో దేనిలో వృద్ధి అధికంగా ఉంది?
   1) చలామణిలో ఉన్న కరెన్సీ
   2) ఆర్.బి.ఐ. వద్ద ఉన్న బ్యాంక్‌ల డిపాజిట్లు
   3) ప్రజల వద్ద నగదు
   4) బ్యాంక్‌ల వద్ద ఉన్న నగదు
6. 2018-19లో కింది వాటిలో వృద్ధి దేనిలో అధికంగా నమోదైంది?
   1) విశాల ద్రవ్యం 2) రిజర్వు ద్రవ్యం
   3) సంకుచిత ద్రవ్యం
   4) టైమ్ డిపాజిట్లు
7. రిపోర్ట్ ఆన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్‌ను ప్రచురించేది?
   1) ఆర్.బి.ఐ. 2) ఐ.డి.బి.ఐ.
   3) ఐ.సి.ఐ.సి.ఐ
   4) అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్
8. సహకార వ్యవస్థల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఏకగవాక్ష విధానాన్ని ప్రతిపాదించింది?
   1) శివరామన్ కమిటీ
   2) వెంకటప్పయ్య కమిటీ
   3) హజారే కమిటీ
   4) శక్తికాంత్ దాస్ కమిటీ
9. అగ్రికల్చర్ రీఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింది ఏ సంస్థలో విలీనమైంది?
   1) ఆర్.బి.ఐ. 2) నాబార్డ్
   3) జనరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   4) బ్యాంక్ ఆఫ్ బెంగాల్
10. స్వీడన్ రిక్స్ బ్యాంక్ తర్వాత ఏర్పాటైన కేంద్ర బ్యాంక్?
    1) బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్
    2) బ్యాంక్ ఆఫ్ కెనడా
    3) బ్యాంక్ ఆఫ్ జపాన్
    4) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ రష్యా
11. షెడ్యూల్డ్ బ్యాంక్‌లు అంటే?
    1) ఆర్.బి.ఐ. చట్టం - 1934, మొదటి షెడ్యూల్‌లో నమోదైన బ్యాంక్‌లు
    2) ఆర్.బి.ఐ. చట్టం - 1934, రెండో షెడ్యూల్‌లో నమోదైన బ్యాంక్‌లు
    3) విదేశాలలో కార్యకలాపాలు కొనసాగించే బ్యాంక్‌లు
    4) పైవన్నీ
12. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌లను ఏ విధంగా వర్గీకరించవచ్చు?
    ఎ) ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు
    బి) ప్రైవేటు రంగ బ్యాంక్‌లు
    సి) విదేశీ బ్యాంక్‌లు
    డి) ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లు
    1) ఎ, సి 2) బి, సి
    3) ఎ, బి, సి, డి 4) డి మాత్రమే
13. భారత్‌లో తొలి ప్రైవేటు రంగ బీమా సంస్థ?
    1) హెచ్.డి.ఎఫ్.సి. స్టాండర్డ్ లైఫ్
    2) అవివా లైఫ్ 3) బిర్లాసన్ లైఫ్
    4) ఎస్.బి.ఐ. లైఫ్
14. భారత ద్రవ్య వ్యవస్థ పనితీరును సమీక్షించడానికి 1982లో ఏ కమిటీని ప్రభుత్వం నియమించింది?
    1) రంగరాజన్ కమిటీ
    2) సుఖమాయ్ చక్రవర్తి కమిటీ
    3) హజారే కమిటీ
    4) గోర్వాల కమిటీ
15. వాణిజ్య బ్యాంక్‌లు పరపతి సృష్టికి పరిమితి ఏది?
    ఎ) ద్రవ్యత్వాభిరుచి
    బి) ద్రవ్య చలామణి
    సి) రిజర్వు బ్యాంక్ ద్రవ్య విధానం
    డి) నగదు నిల్వల నిష్పత్తి
    1) ఎ మాత్రమే 2) బి, సి
    3) సి మాత్రమే 4) ఎ,బి,సి,డి
16. భారత పారిశ్రామిక విత్త సంస్థ ఎప్పుడు ఏర్పడింది?
    1) 1947 2) 1948
    3) 1951 4) 1956
17. రిజర్వు ద్రవ్యం అంటే?
    1) చలామణీలో ఉన్న ద్రవ్యం + ఆర్.బి.ఐ. వద్ద బ్యాంక్ డిపాజిట్లు + ఆర్.బి.ఐ. వద్ద ఉన్న ఇతర డిపాజిట్లు
    2) ఆర్.బి.ఐ. వద్ద ఉన్న బ్యాంక్‌ల నగదు నిల్వల నిష్పత్తి మాత్రమే
    3) పోస్టాఫీస్‌ల వద్ద పొదుపు ఖాతా డిపాజిట్లు
    4) పోస్టాఫీస్‌ల వద్ద ఉన్న కాలపరిమితి డిపాజిట్లు
18. భారత్‌లో ప్రారంభమైన తొలి మ్యూచ్‌వల్ ఫండ్ ఏది?
    1) యు.టి.ఐ. 2) ఐసీఐసీఐ
    3) హెచ్.డి.ఎఫ్.సి. 4) కోటక్ మహీంద్రా
19. రెపో రేటును స్వల్పకాల రుణాల నిమిత్తం ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1989 2) 1990
    3) 1991 4) 1992
20. ప్రాథమిక డిపాజిట్లు, మొత్తం ద్రవ్య సప్లయ్‌లో పెరుగుదలకు ఏ విధంగా కారణమవుతుందని కింది వాటిలో ఏది తెల్పుతుంది?
    1) వేగ త్వరణం 2) ద్రవ్య గుణకం
    3) రిజర్వు ద్రవ్యం 4) గినీ గుణకం
21. కింది వాటిలో సంకుచిత ద్రవ్యంగా దేనిని భావిస్తాం?
    1) ఫిక్స్‌డ్ డిపాజిట్లు
    2) ప్రజల వద్ద ఉన్న కరెన్సీ + బ్యాంక్‌ల వద్ద ఉన్న డిమాండ్ డిపాజిట్లు + ఆర్.బి.ఐ. వద్ద ఉన్న ఇతర డిపాజిట్లు
    3) ప్రపంచ బ్యాంక్ వద్ద ఉన్న భారతీయ డిపాజిట్లు
    4) విదేశీ ప్రభుత్వాల వద్ద ఉన్న భారతీయ డిపాజిట్లు
22. కింది వాటిలో విశాల ద్రవ్యంగా దేనిని భావిస్తాం?
    1) $M_1$ 2) $M_2$ 3) $M_3$ 4) $M_4$
23. ద్రవ్య చలామణీ వేగాన్ని ప్రభావితం చేసే అంశం ఏది?
    ఎ) ఆదాయ పంపిణీ
    బి) తక్కువ ఆర్థిక సమ్మిళితం
    సి) వృద్ధి దశ డి) నెలవారీ చెల్లింపులు
    1) ఎ, డి 2) బి, సి
    3) సి, డి 4) ఎ, బి, సి, డి
24. 2018-19లో బ్యాంకింగ్ రంగ పరపతి కింది వాటిలో దేనికి అధికంగా లభించింది?
    1) సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు
    2) అవస్థాపనా రంగం 3) టెక్స్‌టైల్స్
    4) మీడియం పరిశ్రమలు
25. శక్తికాంత్ దాస్ భారత్ రిజర్వు బ్యాంక్‌కు ఎన్నో గవర్నర్‌గా నియమితులయ్యారు?
    1) 25 2) 27
    3) 30 4) 31
26. జీవిత బీమా అందించడానికి ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ కింది ఏ ప్రైవేటు బీమా కంపెనీతో ఒప్పందం చేసుకుంది?
    1) ఐసీఐసీఐ ప్రుడెన్షియల్
    2) బజాజ్ అలియంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
    3) హెచ్.డి.ఎఫ్.సి. లైఫ్ ఇన్సూరెన్స్
    4) బిర్లా సన్‌లైఫ్ ఇన్సూరెన్స్
27. మహాత్మా గాంధీ 1919లో కింది ఏ బ్యాంక్‌ను ప్రారంభించారు?
    1) ఆంధ్రా బ్యాంక్
    2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    3) బ్యాంక్ ఆఫ్ బాంబే
    4) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
28. ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లను స్పాన్సర్ చేసేది?
    1) జాతీయం చేసిన వాణిజ్య బ్యాంక్‌లు
    2) రిజర్వు బ్యాంక్
    3) కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ
    4) రాష్ట్ర ప్రభుత్వం
29. ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌ల మూలధనంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా?
    1) 8 శాతం 2) 11 శాతం
    3) 15 శాతం 4) 25 శాతం
30. కింది వాటిలో 1107లో ఏర్పడిన బ్యాంక్ ఏది?
    1) బ్యాంక్ ఆఫ్ ఇజ్రాయిల్
    2) Case De SanGiorgio
    3) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఫిజి
    4) రిక్స్ బ్యాంక్ ఆఫ్ స్వీడన్
31. కింది వాటిలో పెట్టుబడి బ్యాంక్ ఏది?
    ఎ) ఎల్.ఐ.సి. బి) బజాజ్ కాపిటల్
    సి) ఎస్ బ్యాంక్
    డి) కోటక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ
    1) ఎ మాత్రమే 2) సి మాత్రమే
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
32. గ్రీన్ బ్యాంకింగ్ అంటే ఏమిటి?
    1) నీటిపారుదల ప్రాజెక్ట్‌లకు బ్యాంక్‌ల ఆర్థిక సహాయం
    2) విద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్‌లకు బ్యాంక్‌ల ఆర్థిక సహాయం
    3) పర్యావరణ స్నేహపూర్వక ప్రాజెక్ట్‌లకు బ్యాంక్‌ల ఆర్థిక సహాయం
    4) పైవన్నీ
33. ప్రస్తుతం రెపోరేటు ఎంతగా ఉంది?
    1) 5.5 శాతం 2) 5.75 శాతం
    3) 6.25 శాతం 4) 7.25 శాతం
34. భారత్‌లో మైక్రోఫైనాన్స్ అభివృద్ధి, ఈక్విటీ నిధిని నిర్వహించేది?
    1) రిజర్వు బ్యాంక్ 2) సిడ్బీ
    3) ఐ.డి.బి.ఐ. 4) ఎగ్జిమ్ బ్యాంక్
35. రిజర్వు బ్యాంక్ కేంద్ర కార్యాలయాన్ని 1937లో ముంబైకి తరలించడానికి ముందు ఎక్కడ ఉంది?
    1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
    3) కోల్‌కతా 4) చెన్నై
36. భారత రిజర్వు బ్యాంక్ తొలి గవర్నర్ ఎవరు?
    1) సర్ ఆస్‌బోర్న్ స్మిత్
    2) సర్ సి.డి. దేశ్‌ముఖ్
    3) హెచ్.వి.ఆర్. అయ్యంగార్
    4) పి.సి. భట్టాచార్య
37. కింది వాటిలో గుణాత్మక లేక విచక్షణాత్మక పరపతి సాధనం కానిది ఏది?
    1) మార్జిన్ అవసరాలు
    2) నగదు - నిల్వల నిష్పత్తి
    3) పరపతి రేషనింగ్
    4) నైతికోద్బోధ
38. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ పథకాన్ని ప్రవేశపెట్టిన బ్యాంక్?
    1) ఎస్ బ్యాంక్
    2) రిజర్వు బ్యాంక్
    3) కోటక్ మహీంద్ర బ్యాంక్
    4) కెనరా బ్యాంక్

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 1 | 3) 4 | 4) 1 | 5) 3 |
| 6) 2 | 7)1 | 8) 3 | 9) 2 | 10) 1 |
| 11) 2 | 12) 3 | 13) 1 | 14) 2 | 15) 4 |
| 16) 2 | 17) 1 | 18) 1 | 19) 4 | 20) 2 |
| 21) 2 | 22) 3 | 23) 4 | 24) 2 | 25) 1 |
| 26) 2 | 27) 4 | 28) 1 | 29) 3 | 30) 2 |
| 31) 4 | 32) 3 | 33) 2 | 34) 1 | 35) 3 |
| 36) 1 | 37) 2 | 38) 2 | | |